

అగ్రహారం కథలు
వేదుల సూనమ్మ
Bali

# AGRAHAARAM KADHALU

*(A collection of Telugu Short Stories :: Serialized in Koumudi-Web Magazine)*

*by* ***Vedula Subhadra***

First Edition : September, 2012

Publication No. 104

© Author

*Cover Design : Bali*

*Produced and Published by :*
**Vahini Book Trust (V.B.T.)**
*'Yadlapati's Home'*
H No. 1-9-286/2/P
*(Near Ramnagar Gundu)*
Vidyanagar
Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500

A
Service Oriented
Institution
Administrated
by
Y.V.S.R.S.
TALPA SAI

*Sole Distributors :*
**M/s. Navodaya Book House** :: Ph: 040 - 24652387
*H.No. 3-3-865, Opp. Arya Samaj Mandir, Kachiguda,*
*Hyderabad - 500 027*

*Layout & Designed by :*
**Rachana Entinti Patrika,** Vidyanagar, Hyderabad - 500 044

*Text & Title Printed at :*
**Charita Impressions,** 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

Total Pages : 340

Price : ₹ 200/- :: US $ 20

ISBN 978-93-88512-04-2

# ఇందులో......


❖ అరుగు మీద సత్యంగారు ...... 23

❖ మిషన్ సూరన్న ...... 29

❖ నాగలింగం కడుపునొప్పి ...... 38

❖ పెద్దావిడ ప్రయాణం ...... 47

❖ పిన్ని ...... 53

❖ అమ్మాయి కాపురం ...... 58

❖ తీరెను కోరిక తీయగా.... పుల్లగా.... ...... 66

❖ నాన్న పేరున.... ......... 73

❖ తత్ - దినము ...... 83

❖ వడ్డీ ముద్దు!! ...... 94

❖ చిట్టితల్లీ! - పండు మేష్టారూ! ...... 105

❖ కోనేటిరాయు(ము)డు కోప్పడడు.... ...... 119

❖ ఇద్దరు అమ్మాయిలు ...... 129

❖ రామనవమీ - రికార్డింగ్ డాన్సులూ! ...... 139

❖ నలుడా? భీముడా? ...... 147

❖ ఆవకాయలూ - మన(?)కారాలూ! ..... 157

| | | | |
|---|---|---|---|
| ❖ | చదవని ఉత్తరం | ...... | 166 |
| ❖ | మాట చూస్తే!!.. | ...... | 176 |
| ❖ | బొండం టాటా!! | ...... | 183 |
| ❖ | నిజాయితీ తాళాల గుత్తి | ...... | 191 |
| ❖ | ఆయుర్ (జీవన) వేదం | ...... | 202 |
| ❖ | చిన్నారి పొన్నారి కిట్టయ్యా....! | ...... | 211 |
| ❖ | స్వర్ణ సీత | ...... | 221 |
| ❖ | నా గాలీ.... నా నేలా.... | ...... | 230 |
| ❖ | సంబరాల కన్నబాబు (కె.బీ.)! | ...... | 240 |
| ❖ | పెద్దనాట ప్రభ.... | ...... | 247 |
| ❖ | మే(మ)నత్త | ...... | 257 |
| ❖ | నందికేశుడు నవ్వాడు! | ...... | 267 |
| ❖ | కనిపించాడు వీరకంబన్.... | ...... | 275 |
| ❖ | చిన్నారి (టింగరి) బుచ్చి | ...... | 283 |
| ❖ | లెక్కల్లో మనిషి | ...... | 292 |
| ❖ | రైలూ.... గోపాలంగారి ఇల్లూ! | ...... | 299 |
| ❖ | తస్మైశ్రీ.... | ...... | 306 |
| ❖ | (అ)జ్ఞాన ప్రసూనం | ...... | 318 |
| ❖ | ఊరు మారెనా?.... ఉనికి మారెనా? | ...... | 326 |

# అరుగు మీద సత్యంగారు

**స**త్యంగారు నల్లగా, పొట్టిగా ఉండి పెద్ద పెద్ద నిచ్చెనలూ అవీ వేసుకుని కరంటు స్తంభాలు ఎక్కి ఏవో పనులు చేస్తూ ఉంటారు. దాన్నే 'లైన్ మాన్' అంటారని మా ఊర్లో అందరికీ తరవాత తెలిసింది. ఆయన ఎప్పుడు నిద్ర లేస్తారో ఎవ్వరికీ తెలీదు – ఎందుకంటే తెల్లవారేసరికి శుభ్రంగా స్నానం చేసి, సంధ్య వార్చుకుని ఉంటారు. డ్యూటీ ఉన్నప్పుడు పొద్దున్నే వెళ్ళిపోతారు సైకిల్ వేసుకుని. సాయంత్రం రాగానే, ఎవరింటినించైనా పేపర్ తెచ్చుకుని తన అరుగు మీదో, లేకపోతే ఎదురింటి

రాముడుగారిదో, పక్కింటి మాస్టరుగారి అరుగు మీదో కూర్చుని తీరిగ్గా పేపరు మొదట్నించీ చివరిదాకా అక్షరం కూడా వదలకుండా చదివేస్తారు. డ్యూటీలో లేకపోతే ఎవరిదో ఒకరి అరుగు మీద ఉంటారనే అయన్ని అందరూ 'అరుగు మీద సత్యంగారు' అంటారు.

ఎవ్వరింట్లో కరంటు పోయినా సత్యంగారు వచ్చి బాటరీ లైటు వేసుకుని 'ఫీజు' (ఫ్యూజ్) పోయిందేమో చూడవలసిందే! పాపం ఆయన కూడా ఎప్పుడూ విసుక్కో కుండా తప్పకుండా చూసి, తనకి వీలైనంత పనిచేసిపెడతారు. పెళ్ళిళ్ళయినా, పేరంటాలైనా, వడ్డనకీ, సహాయానికీ ముందే ఉంటారు. అంతే కాదు – పాముల్ని చంపడంలో ఆయనకు వున్న నేర్పు చెప్పనలవి కాదు. ఎవరింట్లోకైనా పాము వస్తే పెద్ద దుడ్డుకర్ర పెట్టి వడుపుగా కొట్టి దాన్ని చంపే నేర్పు అగ్రహారానికెల్లా ఒక్క సత్యంగారికే ఉంది. అంతటి ధైర్యం ఆ మనిషికి.

అంతంత పెద్ద కరంటు స్తంభాలు ఎక్కేయడం వల్లనైతేనేమీ, పాములు చంపే యడం వల్లనైతేనేమీ, ఊరిలో పిల్లలందరికీ సత్యంగారో పెద్ద హీరో. 'మా అరుగు మీద సత్యంగారైతేనా, పెద్ద తాచుపాముని కూడా ఎంత వీజీగా చంపేస్తారో!' అని పిల్లలందరూ గొప్పలు చెప్పుకుంటారు చుట్టుపక్కల ఊళ్ళలోని తమ స్నేహితులతో.

సత్యంగారి భార్య సూర్యకుమారిగారు. తెల్లగా, చక్కగా, పెద్ద వాలుజడ వేసుకుని ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు ఆవిడ. ఇంటిపని అయిపోయాకా, చుట్టుపక్కల ఆడ పిల్లలని చేర్చి కొత్త ముగ్గులూ, లేకపోతే గంగాగౌరీ సంవాదం, సీతమ్మ పెళ్ళి, అప్ప గింతల పాటలు – ఇలాంటివన్నీ నేర్పిస్తూ ఉంటారు. అందుకే సాయంత్రం అయ్యే సరికి ఆడపిల్లలందరూ పెనిసిళ్ళూ, పుస్తకాలూ పట్టుకుని తయారయిపోతారు.

సత్యంగారికి ముగ్గురు ఆడపిల్లలూ, ఇద్దరు మొగపిల్లలూ. పెద్ద అమ్మాయికి పెళ్ళి అయ్యింది. అల్లుడు రామచంద్రపురంలో వ్యాపారం చేస్తాడు. సత్యంగారికి సూర్యకుమారిగారంటే ప్రాణం. ఎప్పుడూ 'సూర్యం' అని పిలుస్తూ ఎంతో ప్రేమగా చూసుకుంటారు.

ఉన్న మూడు గదులు, వసారా ఇంటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకుని ఉన్నంతలో ఎప్పుడూ సంతోషంగా ఉంటారు వాళ్ళిద్దరూనూ.

'ఓ పేపరు కొనుక్కోరాదుటండీ? సత్యంగారూ!' అని ఎవరైన వేళాకోళంగా అన్నా ఆయన నవ్వేస్తూ, 'నేను పేపరు కొంటే మాత్రం, వార్తలు అవే కదండీ, కొత్తగా ఉంటాయా? పోనీ, మీరందరూ చదివాకే ఇవ్వండి. పొద్దుటికీ రాత్రికీ

# నాగలింగం కడుపునొప్పి

అగ్రహారం మొదట్లో కొద్దిగా విసిరేసినట్టుగా ఉండే నాలుగిళ్ళలో, ఊరి వైపు నించి మొదటిది నాగలింగానిది.

మిగతా మూడూ, అతని తమ్ముళ్ళవి.

వాళ్ళందరూ గత మూడు తరాలుగా కంసాలి పనిలో ఉన్నారు.

ఒక్క అగ్రహారానికే కాదు, చుట్టు పక్కల ఉన్న పది వూళ్ళకీ వాళ్ళే నగల పని చేస్తూ ఉంటారు.

నాగలింగం సన్నగా రివటలా పొడుగ్గా ఉంటాడు.

ముక్కు మీదకి జారిన కళ్ళ జోడుతో డెస్క్ మీద చిన్న లైటు పెట్టుకుని పనిచేస్తూ ఉంటాడు.

సన్నగా పొడవుగా ఉండే అతని చేతి వేళ్ళలో బంగారం తిరగని వంపు కాని,

మెలిక కానీ లేదని చెప్పుకుంటారు.

బంగారాన్ని సుతిమెత్తని నాజుకు తీగలుగా చేసి వాటితో ఓర్పుగా, నేర్పుగా జిగినీలు అల్లి అందంగా గొలుసులూ, నెక్లస్‌లూ చెయ్యడంలో నాగలింగానిది ఓ ప్రత్యేకత!

అతనికి చెయ్యడానికి వీలుపడకపోతే... 'పోనీలే! దగ్గర్లో ఇంకేదయినా మంచి ముహూర్తం పెట్టుకుందామా' అని పెళ్ళిపెద్దలు ఆలోచించిన సందర్భాలు ఉన్నాయంటే పెద్ద ఆశ్చర్యం కాదు.

నిఖార్సయిన మనిషి.

ఆడిన మాట తప్పడం, కల్తీ పని చెయ్యడం అతనికి తెలీదు.

చెప్పిన పని చెప్పిన వేళకి చెప్పినట్టుగా చెయ్యడం మాత్రమే అతనికి తెలుసు.

రాత్రివేళ బంగారు తీగలు అతని చేతుల్లో నాజుకుగా హొయలుపోతూ మెరిసిపోతూ వివిధ ఆభరణాలలో అమరిపోతుంటే చూసేవాళ్ళకి గోదావరి నీళ్ళల్లో వెన్నెలమ్మ కిరణాలను చూస్తున్నంత హాయిగా ఉంటుంది.

పెద్దరుగుల సుబ్బారావుగారి పెంపుడుకొడుకే అబ్బులుగారు.

సుబ్బారావుగారిది చాలా ఎత్తైన పెద్ద అరుగుల ఇల్లు.

పెద్ద వరదలకి కూడా వాళ్ళ అరుగులు ములగలేదని చెప్పుకుంటారు.

వాళ్ళ ఇంటిపేరు అది కాకపోయినా అందరూ ఆయన్ని అలాగే పిలుస్తారు.

ఆయనకి కొడుకులు లేకపోవడంతో తమ్ముడి కొడుకైన అబ్బులుని పెంచి దత్తత చేసుకున్నారు. అలా ఇద్దరు తండ్రుల ఆస్తి కలిసి అబ్బులుగారు ఊర్లో కెల్లా ఆస్తిపరుడు అయ్యారు.

ఆయనకి నలుగురు పిల్లలు. ఇద్దరు ఆడవాళ్ళూ, ఇద్దరు మొగవాళ్ళు.

ఆయన ఆఖరి పిల్ల నాగమణి పెళ్ళి. అసలే గొప్పవారింటి పెళ్ళి – అందునా అబ్బులుగారింట్లో ఆఖరి పెళ్ళి. హడావుడికి లోటేముంది? పెళ్ళి పది రోజులుందనగానే వారింటికీ, విడిదింటికీ కూడా సున్నాలు వేయించడం, రాజమండ్రి నుంచి పెయింటర్‌ని తెప్పించి గడపలకి చక్కగా పసుపు, ఎరుపు, నీలం, ఆకుపచ్చ – ఇలాంటి ముదర రంగులతో అందమైన డిజయిన్లు వేయించడం లాంటి పనులు పూర్తయ్యాయి.

రెండిళ్ళ ముందూ చక్కని పెద్ద పందిర్లు వేయించారు.

స్తంభాలకి ట్యూబ్‌లైట్లు పెట్టించారు.

# పిన్ని

**పా**లసముద్రంలా అందంగా ఉంటుంది అగ్రహారంలో గోదావరి.

మెల్లగా కదిలే మందాకిని, సాయంత్రం పూట గోదావరొడ్డున నిలబడి చూస్తే కౌశిక వెనక పిల్లగాలికి చల్లగా తాళం వేసే పచ్చని తివాచీ పరిచినట్టున్న వరిచేలూ, వాటి వెనక మెల్లగా లోకాన్ని సెలవడుగుతున్న నీరెండ కిరణాల మధ్య మెరిసిపోతున్న సాయంకాలపు భానుడు కళ్ళవిందుగా ఉంటాడు.

కౌశికగా పిలవబడే గోదావరి ఒడ్డునే రెండు రాములవారి గుళ్ళు. ముందు ఊరికి ఉన్నది చిన్నగుడి ఒక్కటే. తరవాత పెద్ద వరదలు వచ్చి చిన్నగుడి కూడ మునిగిపోయే పరిస్థితి రావడంతో అప్పటి కరణంగారి భార్య సూరేకాంతమ్మగారు తూర్పు తిరిగి దండం పెట్టి, 'రామచంద్రప్రభో! మమ్మల్ని చల్లగా చూడు, నీకు పెద్ద గుడి కట్టిస్తాను' అని మొక్కుకోవడంతో ముందు వానా, వరదా – ఆ తరవాత పెద్ద రాములవారి గుడీ వెలిసాయి.

మహదేవశాస్త్రిగారు చిన్న రాములవారి గుడిలో పూజారి. రాములవారు చిన్నవాడు కాకపోయినా గుడి చిన్నదే, ఆదాయమూ చిన్నదే. చలువరాతి చపటాలు, గుడికి వెళ్ళేముందు కాళ్ళు కడుక్కోడానికి అమర్చిన ఇత్తడి కుళాయిలూ – ఇలాంటి హంగులున్న పెద్దగుడి ముందు చిన్నగుడి వెలవెలపోవడంలో ఆశ్చర్యం లేదు. నారచీరలతో వనవాసానికి వెళ్ళే సీతరాముల్లాగే ఉంటాయి చిన్నగుడిలో విగ్రహాలు, కళ్యాణరాముడిలా తళుకులీనుతూ ఉంటాయి పెద్దగుడిలో.

శాస్త్రిగారికి ఒక్కర్తే కూతురు సుబ్బలక్ష్మి. తల్లిలేని సుబ్బుల్ని శాస్త్రిగారు ఉన్నంతలో గారాబంగా పెంచారు. చక్కని కనుముక్కు తీరుతో, తాచుపాములాంటి బారెడంత జడతో లక్ష్మీదేవిలాగే ఉంటుంది. పాలసముద్రంలాంటి గోదావరి ఒడ్డునే గుడి దగ్గరే శాస్త్రిగారి నివాసం కదా... అందుకేనేమో, చిన్నరాములవారినే నమ్ముకున్న

శాస్త్రిగార్కి మామూలు రోజువారీ జీవితం గడపడమే కష్టంగా ఉంది. 'ఒక అర ఎకరం దేవుడి పొలం మీకే ఇస్తాను' అని ధర్మకర్తగారు అనడమే కానీ, ఇప్పటి వరకు చేసింది లేదు. ఏనాడూ తన దేవుడినే ఏమీ అడగని ఆయన ధర్మకర్తని అడిగిందీ లేదు. తన గురించి దిగుల్లేదు ఆయనకి. సుబ్బుల్ని ఓ ఇంటిదాన్ని చేస్తే చాలు అన్నదే ఆయన కోరిక. తొమ్మిదో క్లాస్ తరవాత ఇంక చదివించలేకపోవడంతో సుబ్బులు చదువు ఆగిపోయింది. పొలమైనా చేతికి వస్తే అమ్మి పిల్ల పెళ్ళి చేయవచ్చని ఆయన ఆలోచన. సుబ్బులు ఎంతో ఒద్దికైన పిల్ల. ఇంటి పనీ, వంట పనీ చక్కగా చేసుకుంటుంది. కమ్మగా పాడుతుంది. చుట్టుపక్కల చిన్నపిల్లలని చేరదీసి వాళ్ళకి పాఠాలు చెప్తుంది. మూడిళ్ళ అవతల ఉండే సీతాలక్ష్మిగారు నేర్పిస్తే జాకెట్, పరికిణీల కత్తిరింపు నేర్చుకుని అప్పుడప్పుడూ వెళ్ళి ఆవిడని అడిగి తన బట్టలు తనే కుట్టుకుని వస్తుంది. పదిహేను వెళ్ళి పదహారు రావడంతో శాస్త్రిగారికి కంగారుగా ఉంది. తెలిసిన సంబంధాలు ఉంటే చూడమని పేరయ్యగారికి చెప్పారు.

ఓరోజు ఆయన ఇంటికి వచ్చాడు పేరయ్యగారు మంచి సంబంధం తెచ్చానంటూ.

'శాస్త్రిగారూ! ఒళ్ళో పిల్లాడిని పెట్టుకుని ఊరంతా వెతకడమంటే ఇదే కదూ!' పొడుం బిగిస్తూ అన్నాడాయన.

'అంటే!?' – అర్థం కాక అడిగారు శాస్త్రిగారు.

'సుబ్బులుకి దివ్యమైన సంబంధం ఊర్లోనే ఉంది కదా మరి!' అన్నారు.

'ఎవరండీ? వరుడూ?' – శాస్త్రిగారు అడిగారు.

'మీ దేవుడి పేరే, చిన్నరాముడు!'

ఆ పేరు విన్న శాస్త్రిగారి ముఖం ముడుచుకు పోయింది.

'చిన్నరాముడా? చూస్తూ చూస్తూ రెండో పెళ్ళివాడికి ఎలాగండీ ఇవ్వడం?' అన్నారు.

'అదేం మాట శాస్త్రిగారూ! పిల్లలంటే ఉన్నారు కానీ, చిన్నరాముడికి పెద్ద వయసేమీ కాదు. ముగ్గురు ఆడపిల్లలూ ఓ మూడు నాలుగేళ్ళలో వెళ్ళిపోతారు... ఇంక మిగిలింది ఒక్క పిల్లాడు. రాముడికి ఉద్యోగం లేకపొతేనేం? లంకంత కొంపా, వెనకాల కొద్దిగా కొబ్బరితోట. తిండికీ, బట్టకీ లోటుండదు కదా పిల్లకి!' అన్నారు.

కేవలం మూడు పూట్ల భోజనం, కట్టుకోవటానికి ఓ నాలుగు జతల బట్టలుండడమేనా పెళ్ళంటే? అని అడగాలని శాస్త్రిగారికి తోచలేదు. తనకా వయసయిపోయింది. ఏదైనా జరగరానిది జరిగితే పిల్ల గతేమిటి? ఎంత చక్కదనముంటే మాత్రం ఈ

# నాన్న పేరున....

మన అగ్రహారానికి ఒకటో, రెండో మైళ్ళ దూరాన ఉంది ఆ అగ్రహారం. తీరూ తెన్నూ, అన్నీ మన అగ్రహారంలాగే! కానైతే మెయిన్ రోడ్డుకి కాస్త లోపలకి ఉంటుంది. పెద్ద పట్నాలలో అయితే వీటినే పేటలందురు మరి! కొందరు మన అగ్రహారపు కోడళ్ళకి పుట్టిన ఊరయితే, మరికొందరు అగ్రహారపు ఆడపిల్లలకి అత్తగారి ఊరు.

ఆ ఊరిలో ఆ రోజు మంచి హడావుడిగా ఉంది.

ఊరంతా రంగు రంగుల తోరణాలు కట్టారు – మావిడాకులతోటీ, జండాలతోటీ. కొత్తగా, కమ్మగా వాసన వేస్తున్న కొబ్బరాకుల పందిరి వేసారు. పచ్చటి పేడ్నీళ్ళు చల్లి ఊరి మొదటి నుంచీ ఆడపిల్లలు రంగు రంగుల ముగ్గులు అందంగా తీర్చి దిద్దారు. చుట్టుపక్కల నాలుగు ఊళ్ళకీ కబుర్లు వెళ్ళాయి.

మర్నాడే స్కూల్ ప్రారంభం. విస్సన్నగారి అబ్బాయిలు, అమ్మాయిలు, కోడళ్ళూ, మంగళాంబగారు వస్తున్నారు. ఊరి పెద్దలందరూ దాదాపు ముప్ఫై ఏళ్ళ క్రితం ఆ ఊరు వదిలి వెళ్ళిన వారి కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు.

రాజమండ్రిలో రైలు దిగి రెండు కార్లలో వచ్చారు విస్సన్నగారి పిల్లలు, భార్య మంగళాంబగారు. ఇన్నేళ్ళ తరవాత వారిని చూసినందుకు ఎంతో ఆనందించారు ఊరి పెద్దలు. దాదాపు తొంభై ఏళ్ళ వయసున్న మంగళాంబగారిని చెయ్యి పట్టుకుని తీసుకొచ్చి కరణంగారింట్లో కూర్చోబెట్టారు. కొడుకులనీ, కోడళ్ళనీ, కూతుళ్ళనీ పేరు పేరునా అందరూ పలకరించారు. మనవల, మునిమనవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత రోజులు తలుచుకుని కళ్ళూ, మనసులూ తడి చేసుకున్నారు.

ఊరు వదిలి వెళ్ళిన తరవాత ఎప్పుడైనా చుట్టపుచూపుగా రావడమే తప్ప ఇన్నాళ్ళకి ఒక రోజు ఉంటున్నారని చాలా ఆనందించారు.

విస్సన్నగారి పేరు మీద కట్టిన గవర్నమెంటు అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవం మర్నాడు. కరణంగారింట్లో అందరికీ బసలు ఏర్పాటు అయ్యాయి.

స్నానానికని కరణంగారి నూతిలో చేద వేసిన విస్సన్నగారి అబ్బాయి మనసులో ముసిరిన జ్ఞాపకాల అలలు, చేద తాకిడికి నూతిలో కదిలిన అలల్లాగే. అక్కడ నించి చూస్తే స్కూల్ చక్కగా కనిపిస్తోంది. దాన్ని చూస్తుంటే 'నాన్నని చూస్తున్నట్టే' ఉంది అనుకున్నాడాయన, తన వూరి నీళ్ళతో తల తడి చేసుకుంటూ.

నాన్న తలపుకు రాగానే ఆయన మనసులోనూ తడి.

ప్రయత్నం లేకుండానే కాలాన్ని వెనక్కు తిప్పిన అనుభూతుల సడి.

✪ ✪ ✪

ఆ ఊరిలోకెల్లా ఎక్కువ మండువాలు, శుచీ శుభ్రతలూ ఉన్న ఇల్లెవరిదంటే అది విశ్వనాథంగారిదే! విశ్వనాథంగారిని విస్సన్నగారంటారు. సుతిమెత్తనైన మనసూ, ఎవరినీ నొప్పించని మాట ఆయన సొంతం. అంతే కాదు – మితమైన కోరికలూ, పద్ధతైన నడవడికతో మనిషి ఎంత సంతోషంగా ఉండవచ్చో, తన కోసమే కాకుండా ఇతరుల కొరకు ఆలోచించడంలో ఎంత ఆనందం ఉంటుందో తెలుసుకోవడానికి ఆయనో పెద్ద ఉదాహరణ.

ఊరిలో పెద్దమనిషిగానే కాదు – కోఅపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా, పంచాయతీ బోర్డ్ మెంబర్‌గా కూడా ఆయన ఊరిలో చాలా గౌరవనీయులు. మంగళాంబగారాయన ఇల్లాలు. అయిదుగురు కొడుకులూ, నలుగురు కూతుళ్ళూ వారికి.

పసిమి వర్ణంలో, కొద్దిగా గట్టిగా మాట్లాడినా సరే, మొహమూ, చెవులూ ఎర్రబడేంత సున్నితంగా ఉంటారు విశ్వనాథంగారు. చామన చాయలో, పొడుగ్గా, సన్నగా, కళ కళలాడే ముఖంతో, ఏడురాళ్ళ రవ్వల ముక్కుపుడకతో దీపంలా ఉంటారు మంగళాంబగారు. ఆవిడకి వినికిడి తక్కువే అయినా విస్సన్నగారు పెదాల కదలికతోనే ఏదైనా చెప్పగలరు. ఆవిడ కూడ నోరు తెరిచి చెప్పక్కర్లేకుండానే అన్నీ తెలుసుకోగలరు. అదో మాటలకి అందని, పెద్దగా అక్కరలేని అందమైన అనుబంధం.

పొద్దుపొడవడంతోనే నిద్ర లేస్తారు ఆయన. మొహం కడగడంతోనే ఇత్తడి చెంబు తీసుకుని పెరట్లోకి వెళ్ళి పాలు పితికి తీసుకొచ్చి అప్పటికే లేచి కాఫీ డికాషన్ వేసి తయారుగా ఉన్న మంగళాంబగారి కిస్తారు. ఆవిడ క్షణాల్లో బ్రహ్మాండంగా ఫిల్టర్ కాఫీ తయారు చేసి ఇస్తారు. తన కుటుంబానికవసరమైన పాలు ఉంచుకుని మిగతావి కావలసినవారికి ఇచ్చేస్తారు. పాలైనా, పండైనా, ఫలమైనా అంతే! ఇతరుల కోసమే అన్నీ ఇచ్చే చెట్టూ, చేమా, గొడ్డూ గోదల కంటే జ్ఞానమున్న మనం మెరుగ్గా ఆలోచించాలి కదా! తమవైనా సరే అవి తమ కోసం ఏమీ ఉంచుకోవు మరి! మనది కాని

# వడ్డీ ముద్దు!!

**కో**మటి వెంకటరత్నం భార్య భాగ్యమ్మ తెలివైనది, చురుకైనది. రత్నం ఊరూరా తిరిగి చీరలూ, జాకట్టు గుడ్డలూ అమ్ముతాడు. భాగ్యమ్మ అరుగు మీద కొట్టుగది నానుకుని చిన్న కొట్టు పెట్టింది. మొదట్లో చిన్నపిల్లలకి కొబ్బరుండలూ, పిప్పర మెంట్లతో మొదలుపెట్టి మెల్లిగా పప్పూ, ఉప్పూ, చింతపండూ అమ్మేవరకూ వచ్చింది. ఏవేళప్పుడు ఎవరొచ్చి ఏదడిగినా విసుక్కోకుండా ఇస్తుంది.

'ఏం భాగ్యమ్మా!, వ్యాపారం బానే ఉన్నట్టుందే?' అనెవరైనా అడిగితే –

'మాదేం లెఖ్ఖండే, వ్యాపారమంటే మన సూర్యంబాబుగారు చేసిందే గదండీ' అంటుంది.

ఆమెనే కాదు, వడ్డీల వీర్రాజునడిగినా, గానుగ చిట్టబ్బాయి నడిగినా సరే –

'సూర్యంగారి ముందు మాదేపాటండీ? నిజం చెప్పాలంటే ఆయన్ను చూసే మేము నేర్చుకున్నది. పోయిన చోటే వెతుక్కోవడమే కాదు, నిలుచున్న చోట మేడ కట్టుకున్నాడు, మా గొప్పోడు కదండీ ఆరు' అంటారు.

తమకున్న పాడైనా, పంటైనా ఇంట్లోకి వాడుకోవడం, ఇంకా ఎక్కువైతే నలుగురితో పంచుకోవడం తప్ప మరొకటి తెలియని అనేక అగ్రహారపు బ్రాహ్మల కుటుంబాలలో సూర్యంగారిది కూడ ఒకటి.

ఆయన తండ్రి శేషాద్రిగారు, అన్నదమ్ములు – అంతా కలిసి పెద్ద ఉమ్మడి కుటుంబం. శేషాద్రిగారు ఇంటికి పెద్ద కొడుకు. నలుగురు తమ్ముళ్ళూ, ఆయన

పెద్దనాన్న, బాబాయ్‌లూ అందరూ కలిసే ఉండేవారు.

'కూర్చుని *తింటే కొండలైనా కరిగిపోతాయి'* అని తెలియని వారెవరూ లేరు. అంతమంది పెద్దలలోనూ దాచుకునే తెలివీ, వ్యవహార దక్షతా ఎవరికీ లేదు.

శేషాద్రిగారి తండ్రి, వారి అన్నదమ్ములూ ఆస్థులు పంచుకునే నాటికి వారు సంపన్నులే! శేషాద్రిగారు మాత్రం ఉన్నది చాలదా మనకి అన్న అభిప్రాయంలోనే ఉండడం చేత సంపదని పెంచే ప్రయత్నాలేమీ చెయ్యలేదు సరికదా – దానాలూ, పూజల పేరిట మరింత ఖర్చు చేసారు. మంచితనాన్ని అమాయకత్వంగానూ, చేతకాని తనంగానూ భావించే లోకం దృష్టిలో ఆయన ఉత్త వెర్రిబాగులవాడు.

పిల్లలు చిన్నవాళ్ళుగానే ఉండగానే, సరి అయిన సమయానికి వైద్యం అందక ఆయన భార్య కన్నుమూసింది. అప్పటినించీ మళ్ళీ పెళ్ళి మాట తలపెట్టకుండా, తల్లి సహాయంతో తన తోబుట్టువులనీ, పిల్లలనీ కూడా చూసుకున్నారు ఆయన. అడిగినవారికి లేదనకుండా దానమైనా, అప్పయినా 'ఒకే మాటకి రెండు పేర్లు' అన్న చందాన ఇవ్వటమూ, వారికి గుర్తుండి తిరిగి తెచ్చిస్తే తీసుకోవడమూ, లేకపోతే మర్చిపోవడమూ... ఇలా ఉండేది ఆయన తీరు.

'ఒరే శేషా! నా పొలంతో పాటు నీదీ సాగు చేస్తాను, చిన్నపిల్లలతో నువ్వేం ఇబ్బంది పడతావు?' అని పెద్దనాన్న అన్నప్పుడు ఆయన ఎగిరి గంతేసాడు.

ఏనాడు లెక్క అడగనే లేదు. అలా అన్ని వైపులనించీ తవ్వుతూపోతే ఎంత మహా గని అయినా కరగక మానదు కదా! ఆయన విషయంలో మాత్రం అందుకు మినహా యింపేమీ లేదు.

ఎంతసేపూ తన పిల్లలనీ, తమ్ముళ్ళ పిల్లలనీ చేర్చి ఆటలు ఆడించడం, కథలూ కబుర్లూ చెప్పడం తప్ప ఆయనకేమీ పట్టేది కాదు. కొద్దికొద్దిగా చేజారుతున్న పరిస్థితినీ, ఈయన వ్యవహారాన్నీ చూసిన తమ్ముళ్ళు, 'మాది మా కిచ్చెయ్యి, తరవాత నీ ఇష్టం' అంటే అదీ నిజమే అని పంచేసిన అమాయకుడు.

'పెద్దకొడుకుగా బాధ్యతలు నీవి' అంటే, తన వాటా పొలమూ, ఇల్లూ తాకట్టు పెట్టి మరీ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేసాడు. తమ్ముళ్ళూ, మరదళ్ళూ సమయానికి వచ్చి అక్షింతలేస్తే సరదా పడ్డాడు.

'అంతటి అమాయకుడు మళ్ళీ పుడతాడా?... అనేది సందేహమే!' అనుకున్నారు వీళ్ళ సంగతి తెలిసిన ఊరి వాళ్ళు.

అయితే పిల్లలకి మాత్రం ఏమీ తెలియకుండా జాగ్రత్త పడేవాడు. వాళ్ళందరూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Agraharam+Kathalu**

* * *